# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

తెలంగాణ రౌండప్

బుధవారం 25 సెప్టెంబర్ 2024 పేజీలు 9


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు..




# వాహన తనిఖీల్లో.. గంజాయి పట్టివేత..

## ఒరిస్సా నుంచి భద్రాచలం మహబూబాబాద్ గూడూరు మీదుగా హైదరాబాద్‌కి తరలిస్తుండగా..

- మహబూబాబాద్ జిల్లా గూడూరు పియస్ పరిధి మచ్చర్లలో గంజాయిని పట్టుకున్న పోలీసులు..
- రెండు కార్లలో 1.87 క్వింటాల ఎండు గంజాయి, వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు..
- పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.47 లక్షలు ఉంటుందని అంచనా..
- నలుగురు నిందితులపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలింపు..
- మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, గూడూరు పియస్‌లో విలేఖరుల సమావేశం..


-2 లో





కారులో గంజాయి బెండల్స్..

# మల్లంపేట్‌లో మహిళ దారుణ హత్య..

## దోపిడీ దొంగల పనిగా భావిస్తున్న పోలీసులు..



హత్యకు గురైన బొద్దుల శారద..



మృతురాలు శారద.. ఫైల్ ఫోటో..

- దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి మల్లంపేట్‌లో సోమవారం ఈఘటన చోటు చేసుకుంది..
- మల్లంపేట్ శ్రీవంశీ రెసిడెన్సీలో కొడుకు సాయివినయ్ తో నివాసం ఉంటున్న తల్లి బొద్దుల శారద (50)..
- ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్‌కు చెందిన బొద్దుల శారద(50)కొడుకు సాయివినయ్..
- మూడేళ్ళ క్రితం నగరానికి వచ్చిన తల్లి కొడుకులు మల్లంపేట్‌లో నివాసం ఉంటున్నారు..
- సాయివినయ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కాగా..! శారద స్థానికంగా మిల్క్ స్టోర్ నడుపుతుంది..
- దోపిడీ దొంగల పనిగా భావిస్తున్న పోలీసులు..


-2 లో


# ఓయూ సమస్యలపై పూర్తి నివేదిక : విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ



హైదరాబాద్ పెన్ పవర్: ఉస్మానియా యూనివర్సిటీ సమస్యలపై పూర్తి నివేదిక తీసుకున్నామని.. క్యాంపస్‌కు పూర్వ వైభవం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ తెలిపారు. ఓయూ అధికారులతో సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. 'ఉస్మానియా యూనివర్సిటీ.. వాటి అనుబంధ కాలేజీలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఓయూని గత పాలకులు పట్టించుకోలేదు. 80 శాతం అధ్యాపకుల పోస్టులు ఖాళీ ఉన్నాయి. నిధుల కొరత ఉంది. అధికారులు ఇచ్చిన నివేదికపై ప్రభుత్వంతో చర్చిస్త' అని తెలిపారు.

- మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో రైలుపై సీఎం సమీక్ష
- మూసీ ప్రాంతంలో నివసించే పేదల వివరాలను సేకరించాలని సూచన
- వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని ఆదేశం
- నిర్వాసితులను గుర్తించి ఇచ్చేందుకు 16,002 డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తూ ఉత్తర్వులు

# చెరువులు ఆక్రమణకు గురికాకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ పెన్ పవర్:చెరువులు ఆక్రమణకు గురికాకుండా పర్యవేక్షిందుకు ఆయా చెరువుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారును ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రోరైలుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే పేదల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. వారికి డబుల్ బెడ్రూం ఇల్లు లేదా ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు.


-3 లో




# మల్లంపేట్‌లో మహిళ దారుణ హత్య..



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి..

**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి, మల్లంపేట్‌లో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది.. ఈ ఘటన సోమవారం రాత్రి వెలుగులోకి వచ్చింది.. దుండిగల్ పోలీసుల కథనం ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్‌కు చెందిన బొద్దుల శారద(50)కొడుకు సాయివినయ్‌తో మూడేండ్ల క్రితం ఉపాధికోసం నగరానికి వలసవచ్చారు.. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట్ శ్రీవంశీ రెసిడెన్సీలో నివాసముంటున్నారు. సాయివినయ్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండగా, శారద స్థానికంగా ఉన్న ఇందిరమ్మ కాలనీ వద్ద విఘ్నేశ్వర మిల్క్ స్టోర్ నడుపుతుంది. సోమవారం ఉదయం 8:40 గంటల ప్రాంతంలో సాయివినయ్ తానుపనిచేసేచోటుకు వెళ్ళే క్రమంలో తల్లి శారదను మిల్క్ సెంటర్ వద్ద వదిలి వెళ్లాడు.. అనంతరం రాత్రి 8:30గంటల ప్రాంతంలో సాయివినయ్ తన తల్లికి ఫోన్ చేయగా ఎంతకీ ఫోన్ ఎత్తలేదు.. దీంతో భయాందోళన చెందిన సాయివినయ్, తమ పక్కపోర్షన్‌లో నివాసముంటున్న నరేష్ అనే వ్యక్తికి ఫోన్చేసి, తల్లి గూర్చి వాకబుచేశాడు.. అతను శారద ఫ్లాట్లోకి వెళ్లి చూసేసరికి శారద తనమంచంపై అపస్మారక స్థితిలో పడిఉండటంతో అదే సమాచారాన్ని సాయివినయ్‌కి తెలియజేశాడు. దీంతో సాయివినయ్ వెంటనే ఇంటికి చేరుకోగా అప్పటికే శారద మరణించినట్లు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శవాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం గాంధీవైద్యశాలకు తరలించారు..

## నగల కోసం దోపిడీ దొంగలే హత్య చేశారా..?

ఇదిలా ఉండగా శారద చెవులకు ఉండాల్సిన బంగారు కమ్మలు, ముక్కుపుడక కనిపించకపోవడంతో పోలీసులు ఇదిదోపిడి దొంగల పనిగా భావిస్తున్నారు.. అయితే శారదతో పాటు 11గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి ఆమెతో కలిసి శారద ఫ్లాట్‌కు వచ్చి ఓ గంట సేపటి తర్వాత బయటకు వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయిందని పోలీసులు పేర్కొంటున్నారు. అతను ఎవరనేది తెలియకుండా ముఖానికి మాస్క్ ధరించి ఉన్నాడంటున్నారు. ఈ హత్య అతడే చేసి ఉంటాడా..? లేక నగల కోసం దొంగలు శారదను చంపిఉంటారా..? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.. మరోవైపు శారదతో తన ఫ్లాట్‌కి వెళ్లిన వ్యక్తి బయటకు వచ్చేటపుడు మాత్రం హడావుడిగా వెళ్లడంతో అతనిపైనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. పోలీసులు విభిన్నకోణాలల్లో కేసునుదర్యాప్తు చేస్తున్నారు. కాగా సంఘటనా స్థలాన్ని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సతీష్‌లు సందర్శించి, హత్య జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్‌టీమ్. డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించారు..

# వాహన తనిఖీల్లో.. గంజాయి పట్టివేత..







గంజాయితో పట్టుబడిన రెండు వాహనాలు..

**మహబూబాబాద్, పెన్ పవర్, సెప్టెంబర్ 24:** గంజాయి రవాణా నిందితులు విభిన్న మార్గాలను ఎంచు కుంటున్నారు.. ఏదోరకంగా పట్టణాలకు, నగరాలకు గంజాయిని సరఫరా చేయడమే లక్ష్యంగా తరలిస్తున్నారు.. ఈజీమనికి అలవాటు పడి గంజాయిని విక్రయించి యువతను పెడదారి పట్టిస్తున్నారు.. పోలీసులు నిఘా వ్యవస్థను పటిష్టం చేసినప్పటికీ..! పోలీసుల కళ్ళు గప్పి గంజాయి తరలింపుకు పాల్పడుతున్నారు.. ఈ నేపథ్యంలో సోమవారం వాహన తనిఖీల్లో భాగంగా సోదాలు నిర్వహిస్తుండగా భారీగా గంజాయి పట్టుబడినట్లు మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు మంగళవారం పత్రికా సమావేశంలో వెల్లడించారు.. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చర్ల గ్రామం వద్ద పోలీసులు వాహనాల తనిఖీల్లో రూ.47 లక్షలు విలువచేసే 1.87 క్వింటాల ఎండు గంజాయిని పట్టుకున్నారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం సాయంత్రం గూడూరు మండలం మచ్చర్ల గ్రామం స్టేజి వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించారు.. తనిఖీలు చేపడుతుండగా 2 కార్లలో అక్రమంగా తరలిస్తున్న 1.87 క్వింటాల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు, నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసినట్లు మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు తెలిపారు.. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో కటకటాలపాలయ్యారు.. ఒరిస్సా రాష్ట్రం నుంచి భద్రాచలం, మహబూబాబాద్ గూడూరు మీదుగా హైదరాబాద్‌కి తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారుగా రూ.47 లక్షలు ఉండ వచ్చని పోలీసులు అంచనా వేశారు..



## ప్రజలు సహకరించి సమాచారం ఇవ్వాలి..

గంజాయి తరలిస్తున్న నిందితులు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మండల నరేష్ చత్తీస్‌ఘడ్‌కి చెందిన రాహుల్ మజుందార్, హరీష్ యాదవ్ బాపన్‌లపై కేసు నమోదు చేశారు.. గంజాయి వాడకంతో యువత పెడదారి పడుతుందని.. మాదకద్రవ్యాల వినియోగంతో నేరాలకు పాల్పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడంలో ప్రజలు సహకరించాలని గంజాయి, డ్రగ్స్ గురించి ఎలాంటి సమాచారం అందిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.. గంజాయి రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న గూడూరు సిఐ బాబురావు ఎస్సై గిరిధర్ రెడ్డిని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు అభినందించారు..

# సీఎం రేవంత్ రెడ్డి సోదరుడిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు



**కూల్చివేతల రావణకాష్టంలో మట్టి అంటనిది తిరుపతిరెడ్డికి మాత్రమేనన్న కేటీఆర్**

**సామాన్యుల ఇళ్లు వెంటనే కూలుతున్నాయన్న కేటీఆర్**

**మీ సోదరుడి బుల్డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు కిటుకు చెప్పాలని చురక**

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనేమో అంటూ సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతిరెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. హైడ్రా కూల్చివేతలపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఇళ్లు వెంటనే కూలుస్తున్నప్పటికీ, తిరుపతి రెడ్డికి మాత్రం మినహాయింపు లభిస్తోందని విమర్శించారు. ఎల్కేజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా కూల్చేశారని, అలాగే 50 ఏళ్ల కస్తూరిబాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయిందని పేర్కొన్నారు. 72 గంటల క్రితం కొన్న ఇల్లును కూడా నేలమట్టం చేశారని విమర్శించారు. అన్ని కాగితాలు ఉన్నప్పటికీ... వారం ముందే గృహప్రవేశం చేసిన ఇల్లును కూడా పేకమేడలా కూల్చేశారని పేర్కొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తి లేదని హైడ్రా పేర్కొందని, కానీ మీ విషయంలో మాత్రం నోరు మెదపడం లేదని తిరుపతిరెడ్డిని ఉద్దేశించి అన్నారు.

వాల్టా ఏకంగా మీకు 30 రోజుల సమయం ఇచ్చిందని, కోర్టులో స్టే కూడా సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల విషయంలో మట్టి అంటనిది మీకు మాత్రమే అని చురక అంటించారు. మీ సోదరుడి (రేవంత్ రెడ్డిని ఉద్దేశించి) బుల్డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు కూడా ఆ కిటుకు ఏమిటో చెప్పాలని ఎద్దేవా చేశారు.

# కేటీఆర్! రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తున్నావు... ఇక రేపటి నుంచి కాస్కో: మైనంపల్లి హన్మంతరావు

**బీఆర్ఎస్‌లో ఉన్నవాళ్లు ఇవాళో... రేపో కాంగ్రెస్‌లోకి వస్తారన్న మైనంపల్లి**

**పార్టీలకు అతీతంగా అరికెపూడి గాంధీ అంటే తనకు ఇష్టమని వ్యాఖ్య**

**అధికారం కోల్పోగానే తెలంగాణ, ఆంధ్రా అంటూ చిచ్చు పెడుతున్నారని విమర్శ**



**హైదరాబాద్ పెన్ పవర్:** రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలపై కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు... ఇక రేపటి నుంచి ఉంటుంది కాస్కో అని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్‌లో ఉన్నవాళ్ళు ఇవాళో... రేపో కాంగ్రెస్ పార్టీలోకి వస్తారన్నారు. ఆ పార్టీలో ఉన్నవారిని ఏమీ అనవద్దు... వారు కూడా మనవారేనని వ్యాఖ్యానించారు. పార్టీలకు అతీతంగా అరికెపూడి గాంధీ అంటే తనకు ఇష్టమని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రూ.10 కోట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిందని ఆరోపించారు. కానీ గాంధీ మాత్రం ఒక్క రూపాయి ఆశించకుండా నాడు బీఆర్ఎస్‌లో చేరారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని వెల్లడించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కొండగట్టు బస్సు ప్రమాదం, మాసాయిపేట ఘోర రైలు ప్రమాదం జరిగాయని, ఆ సమయంలో కేసీఆర్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కానీ ఇప్పుడు అధికారం కోల్పోగానే తెలంగాణ, ఆంధ్రా అంటూ చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. సచివాలయాన్ని కూల్చి బీఆర్ఎస్ వాళ్లు నిధులు దోచుకున్నారని ప్రచారం ఉందని, ఈరోజు ఆ సచివాలయంలో అన్నీ లీకులు అవుతున్నాయన్నారు. బీఆర్ఎస్ వాళ్లది క్రిమినల్ మైండ్ అని విమర్శించారు.

## చెరువులు ఆక్రమణకు గురికాకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

- మొదటి పేజి తరువాయి

సమీక్షలో సంబంధిత అధికారులతో పాటు హైడ్రా కమిషనర్ ఉన్నారు.

**డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

మూసీ అభివృద్ధి ప్రాజెక్టులోని నిర్వాసితులకు 16,002 డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ పరివాహక ప్రాంతంలో 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు గుర్తించింది. బుధవారం ఇంటింటికి వెళ్లి ఇళ్ల కేటాయింపుకు సంబంధించి వివరాలను నిర్వాసితులకు తెలియజేయనున్నారు. మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులకు పునరావాసం ఏర్పాటు చేయాలని, నిర్మాణాలకు పరిహారం చెల్లించాలని నిర్ణయించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలోనే... ప్రణాళికలు

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ హయాంలో ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లలో గ్రీవెన్స్ డే నిర్వహించేవారు. కాంగ్రెస్ వచ్చాక ప్రజావాణి పేరుతో అర్జీలు స్వీకరిస్తున్నారు. తొలినాళ్లలో ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భారీ ప్రచారం కల్పించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టరేట్లలో యథావిధిగా ఈ కార్యక్రమం జరుగుతోంది. గ్రీవెన్స్ డే పేరు మారింది కానీ, ప్రజావాణి వల్ల ఉపయోగం ఎంతుందనేది ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. అందుకే దీనిపై ఫోకస్ చేసిన ప్రభుత్వం మరింత పకడ్బంధీగా నిర్వహించేందుకు సిద్ధమైంది. కేవలం కలెక్టరేట్‌లకు పరిమితం చేయకుండా మండల స్థాయిలో కూడా అర్జీలు స్వీకరించేలా చర్యలు చేపడుతోంది. అన్ని సమస్యలు జిల్లా కేంద్రాలకు చేరడంతో సమస్యల పరిష్కారం త్వరగా కావడం లేదు. ప్రజల్లో దీనిపై నెగిటివిటీ రాకుండా ఉండేందుకు ప్రభుత్వం మండల స్థాయి సమస్యల పరిష్కారం కోసం అక్కడే ప్రజావాణి పెట్టేలా కార్యకరణ సిద్ధం చేసింది ఆ దిశగానే అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా కేంద్రాలకు వచ్చి ప్రజావాణిలో సమస్యలు చెప్పుకునే బాధితులు.. అవే సమస్యలను మండల కేంద్రాల్లో అందజేయాలని సూచిస్తున్నారు ఉన్నతాధికారులు. మండల కేంద్రాల్లో కొన్ని సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని, ఎమ్మార్వో ఆఫీసుల్లో అర్జీలు ఇవ్వాలని చెబుతున్నారు. మండల స్థాయిలో ఫిర్యాదులను పరిష్కరించగలిగితే జిల్లా స్థాయిలో ఇతర సమస్యలపై దృష్టి పెట్టేందుకు వీలు కలుగుతుందని అంటున్నారు. మండల స్థాయిలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం చేశారు అధికారులు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు హాజరవుతారు. ప్రజావాణి కార్యక్రమంలో బాధితులు ఇచ్చే దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, మండల స్థాయిలో పరిష్కారం కాని వాటిని జిల్లా స్థాయికి పంపించాలన్నారు. అయితే ఆ విషయం ఫిర్యాదుదారుడికి స్పష్టంగా చెప్పాలన్నారు. సాధ్యమైనంత వరకు ఫిర్యాదులను మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. మండల స్థాయిలో ఫిర్యాదు చేసిన 15 రోజుల తరువాత కూడా సమస్య పరిష్కారం కాకపోతే.. బాధితులు జిల్లా కేంద్రానికి రావాలని చెబుతున్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి వచ్చి వారి సమస్య పరిష్కారానికి సంబంధించిన అప్ డేట్ తెలుసుకోవాలని చెబుతున్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రజావాణికి వచ్చినా పరిష్కారం కాని సమస్యలపై ప్రత్యేక దృష్టిపెడతారు. ఇక ప్రజావాణి విషయంలో కాంగ్రెస్ భారీ అంచనాలు పెట్టుకున్నా ఆ స్థాయిలో ఈ కార్యక్రమం సక్సెస్ అయిందని చెప్పలేమంటున్నారు ప్రజలు. గత బీఆర్ఎస్ హయాంలో అర్జీలు తీసుకున్నట్టే ఇప్పుడు కూడా ఫిర్యాదుదారులనుంచి దరఖాస్తులు తీసుకుంటున్నారు. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇస్తున్నారుకొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇతర పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలు కూడా జరగాల్సి ఉంది. సిక్స్ గ్యారెంటీస్ అమలుకు కొత్త రేషన్ కార్డులతో ప్రభుత్వం లింకు పెట్టింది. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణలో చాలా మంది ఎదురు చూస్తున్నారు. కొత్తవి వచ్చినా, పాత వాటిలో అనర్హులకు కోత పెట్టాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. తద్వారా పథకాలు అనర్హులకు అందకుండా చెక్ పెట్టవచ్చని ఆలోచిస్తోంది.

## ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతం

### నలుగురు పోలీసులకు గాయాలు



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ బీజాపూర్ సెప్టెంబర్ 24:** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ కొనసాగుతోంది. తాజాగా ఇవాళ ఛత్తీస్?గఢ్, మహారాష్ట్ర బార్డర్ నారాయణపూర్ జిల్లా సరిహద్దులో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా.. పలువురు జవాన్లు గాయపడ్డట్లు తెలుస్తోంది. కాగా, మావోయిస్టులు సంచరిస్తున్నారన్న ఇంటలిజెన్స్ సమాచారం మేరకు రంగంలోకి దిగిన భద్రతా దళాలు అబూజ్?మడ్ అడవులను జల్లెడ పట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరువర్గాల మధ్య పరస్పరం ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతం అయినట్లు సమాచారం. ఘటన స్థలం నుండి పోలీసులు పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నారాయణ్?పూర్ ఎస్పీ ప్రభాత్ కుమార్ ఈ ఎన్ కౌంటర్?ను ధృవీకరించారు.ఘటన స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్ కౌంటర్ లో హతమైన మావోయిస్టుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, 2026 మార్చి వరకు దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా అంతమొందిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన విషయం తెలిసిందే. అమిత్ షా ప్రకటన తర్వాత ఛత్తీస్?గఢ్?లో వరుస ఎన్ కౌంటర్లు జరగడం.. పెద్ద ఎత్తున మావోయిస్టులు మృతి చెందటం గమనార్హం.

## నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూపులు

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ మహబూబ్ నగర్, సెప్టెంబర్ 24:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తుండడం.. దసరా, దీపావళి పండగల నేపథ్యంలో నామినేటెడ్ పోస్టులు ప్రకటిస్తారన్న ఆశాభావంతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. దసరాలోపు ఆ దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతుండడంతో ఆశావహులు తమ తమ మార్గాల్లో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న మార్కెట్ కమిటీల ఎంపిక దాదాపు పూర్తి కావడంతో మిగతా కమిటీల ఏర్పాట్ల అంశంపై పార్టీ శ్రేణుల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. అన్ని జిల్లాలకు డీసీసీ అధ్యక్షుల నియామకంతో పాటు మరికొన్ని పోస్టుల భర్తీ కావాల్సి ఉంది. ముఖ్యంగా ముడా చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది. సీఎం సొంత జిల్లా కావడంతో పార్టీ కోసం పనిచేసిన నేతలకు, కార్యకర్తలకు అన్ని విధాల మేలు జరుగుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న మార్కెట్ కమిటీల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తుంది. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలలో సమర్థవంతంగా పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు మార్కెట్ కమిటీలలో అవకాశాలు కల్పించారు. ఈ కమిటీలు పూర్తికావచ్చిన నేపథ్యంలో మిగతా కమిటీల ఏర్పాట్ల అంశంపై పార్టీ శ్రేణులలో చర్చలు జరుగుతున్నాయి.ఉమ్మడి పాలమూరు జిల్లా కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలకు కాకుండా మిగతా ప్రజానీకానికి కూడా మహబూబ్ నగర్ ముడా చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది. మహబూబ్ నగర్, భూత్పూర్, జడ్చర్ల నియోజకవర్గాలలోని పలు గ్రామాలను కలుపుకోవడం ద్వారా ఏర్పాటు అయిన ముడా చైర్మన్ గిరి ఎవరికి దక్కుతుందోనని ఆసక్తికరంగా చర్చలు జరుగుతున్నాయి. కీలకమైన ఈ పదవి ఖాళీ అయి 9 నెలలు దాటుతున్నా కొత్తవారిని ప్రభుత్వం ఇప్పటికి ఎంపిక చేయలేదు. చైర్మన్ పదవితోపాటు జిల్లా, రాష్ట్రస్థాయి పెదవులు కూడా భర్తీ కాకున్న ఉన్న నేపథ్యంలో మరి కొంతమందికి తప్పనిసరిగా అవకాశాలు లభిస్తాయి అన్న ఆశలో ఆశావహులు ఉన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని కొత్త జిల్లాలకు కొత్తగా డీసీసీ అధ్యక్షులు నియామకం కావలసి ఉంది.

# సవాళ్లపై కొత్త చర్చలు

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 24:** మనదేశంలో సామాన్యులపై, మధ్యతరగతి వారిపై చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. కానీ పెద్ద విషయంలో మాత్రం నిశ్శబ్దంగా మారుతుంది. ఏదో ఉరుము ఉరిమినట్టు.. పిడుగు పడినట్టు అప్పుడప్పుడు న్యాయస్థానం స్పందిస్తుంది.. కానీ అప్పటికే పెద్దలు సర్దేసుకుంటారు. చర్యలు తీసుకునేలోగానే దేశం దాటి వెళ్లిపోతారు.. ఇలాంటి ఉదంతాలు ఎన్నో మనదేశంలో చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ సామాన్యులు, మధ్యతరగతివారు ప్రజాస్వామ్యాన్ని నమ్ముతుంటారు. న్యాయస్థానాల పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తారు. అంత నమ్మకాన్ని కలిగి ఉన్నా వారి విషయంలో న్యాయం అనేది ఎండమావే.ఎన్నికలు లేకపోయినప్పటికీ తెలంగాణలో రాజకీయాలు హాట్ హాట్ గా కొనసాగుతున్నాయి.. అధికారం పోయిందనే బాధ భారత రాష్ట్ర సమితిలో ఉంది. అధికారం దక్కిందనే గర్వం కాంగ్రెస్ పార్టీలో ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి అడుగును భారత రాష్ట్ర సమితి జాగ్రత్తగా పరిశీలిస్తోంది. భారత రాష్ట్ర సమితి పలికే ప్రతి మాటకు కాంగ్రెస్ పార్టీ గట్టి కౌంటర్ ఇస్తోంది. అమెరికాలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం కుదుర్చుకున్న పెట్టుబడుల నుంచి మొదలుపెడితే అమృత్ పథకం వరకు ప్రతి విషయాన్ని భారత రాష్ట్ర సమితి తెరపైకి తీసుకొస్తుండగా .. వాటికి కాంగ్రెస్ పార్టీ గట్టిగా కౌంటర్ ఇచ్చుకుంటూ వస్తోంది. అయితే ఈసారి అమృత్ పథకంలో 8,888 కోట్ల అక్రమాలు జరిగాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఆరోపణలు గల్లి స్థాయి నాయకుడు చేస్తే పెద్దగా పట్టించుకునేవారు కాదు. సాక్షాత్తు కేటీఆర్ అనడంతో సహజంగానే వీటికి ప్రాధాన్యం ఏర్పడింది. దీనికి కౌంటర్ గా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన విషయాలు తెరపైకి తెచ్చారు.. ఒకవేళ కేటీఆర్ అన్నట్టుగా అక్రమాలు జరిగితే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. శ్రీనివాస్ రెడ్డి దీటుగా సమాధానం ఇచ్చిన నేపథ్యంలో కేటీఆర్ స్పందించక తప్పలేదు. ఒకవేళ అక్రమాలు జరగలేదని నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ ప్రతి సవాల్ విసిరారు.పేరుపొందిన నాయకులు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకోవడంతో సహజంగానే తెలంగాణలో చర్చ మొదలైంది.. అయితే వీరిద్దరూ రాజీనామా చేస్తారా?, రాజకీయ సన్యాసం తీసుకుంటారా? నెవ్వర్. ఇలాంటి పనులు జరగవు. ఇలా రాజకీయ నాయకులు మాటమీద నిలబడరు. ఎందుకంటే అప్పటికప్పుడు ప్రజల్లో సింపతి కోసం వారు ఏవేవో కామెంట్లు చేస్తుంటారు. అంత తప్ప అందులో అవినీతిని కేటీఆర్ నిరూపించలేడు. టెండర్లను రేవంత్ రద్దు చేయలేడు.. కాకపోతే కొద్ది రోజులపాటు మీడియాకు పతాక శీర్షికల స్థాయి వార్తలు లభిస్తాయి. సోషల్ మీడియాలో కొట్టుకోవడానికి ఉపకరిస్తాయి. అంతేతప్ప.. అంతకుమించి ఏమీ లేదు

### రాజకీయ సన్యాసం చేస్తా

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక కుంభకోణాలు జరిగాయని భారత రాష్ట్ర సమితి నాయకులు ఆరోపిస్తున్నారు. ఇటీవల పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి అమెరికా వెళ్లి పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇందులో స్వచ్ఛ్ బయో అనే కంపెనీ కూడా ఉంది. అయితే ఈ కంపెనీ ముఖ్యమంత్రి సోదరుడికి చెందిందని.. దానికి భారీగా వ్యాపారం నిర్వహించే స్థాయి లేదని.. ఉద్యోగాలు ఇచ్చే అర్హత లేదని .. తెరపైకి సంచలన విషయాలను తీసుకొచ్చింది. ఇది ప్రభుత్వానికి తీవ్ర ఇబ్బంది కలిగించడంతో కంపెనీల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాల వివరాలను జయేశ్ రంజన్ విలేకరుల ఎదుట చెప్పాల్సి వచ్చింది. అయితే ఇదే సమయంలో ఆలస్యంగా మేల్కొన్న కాంగ్రెస్ పార్టీ.. నాడు కేటీఆర్ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు భువి బయో కెమికల్స్, ధాత్రి సిలికేట్స్ కంపెనీల వ్యవహారాలను వెలుగులోకి తెచ్చింది. దీంతో ఈ పంచాయితీ అటు కాంగ్రెస్, ఇటు భారత రాష్ట్ర సమితి మధ్య కొద్ది రోజులపాటు జరిగింది. ఆ తర్వాత హైడ్రా వ్యవహారం సంచలనం సృష్టించింది. ఇప్పుడు ఈ విషయాలు మొత్తం పాతవి అయిపోయాయనుకుంటా.. ఇప్పుడు కొత్తగా అమృత్ పథకానికి సంబంధించిన కాంట్రాక్టుల వ్యవహారం తెరపైకి వచ్చింది. అయితే ఇందులో పనులను ముఖ్యమంత్రి బావమరిది (సతీమణి సోదరుడు) సూదిని సృజన్ రెడ్డికి కేటాయించారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవిని కోల్పోతారని స్పష్టం చేశారు. దమ్ముంటే దర్యాప్తు జరిపించాలని, సీజే దగ్గరికి వెళ్దామని, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ నైనా ఆశ్రయిద్దామని కేటీఆర్ సవాల్ చేశారు. అంతకుముందు ఈ విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. అమృత్ పథకంలో అవినీతి జరిగిందని చెబితే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని పొంగులేటి సవాల్ విసిరారు. పొంగులేటి సవాల్ విసిరిన ఒక్కరోజు తర్వాత కేటీఆర్ మీడియా ముందుకు వచ్చారు.అమృత్ పథకంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని.. రేవంత్ రెడ్డి తన సొంత బామ్మర్ది కి అక్రమంగా టెండర్లు కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారం రేవంతం మెడకు చుట్టుకుంటుందని హెచ్చరించారు.. "సృజన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయాన బావమరిది. ఆయన కంపెనీకి రెండు కోట్ల లాభం మాత్రమే ఉంది. అలాంటి కంపెనీకి వెయ్యి కోట్ల కాంట్రాక్టు ఎందుకు ఇచ్చారు? ఇలా ఎందుకు చేశారు? ఇందులో అవినీతి లేదని చెబితే ఎవరైనా నమ్ముతారా" అని కేటీఆర్ ఆరోపించారు.. తప్పుని ఒప్పుకొని టెండర్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు."రేవంత్ టెండర్లను రద్దు చేయని పక్షంలో సోనియా గాంధీ, అశోక్ చవన్, యద్యూరప్ప మాదిరిగా పదవులను కోల్పోవాల్సి ఉంటుందని" కేటీఆర్ అన్నారు.. కేటీఆర్ చేసిన ఆరోపణల నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ కూడా అలర్ట్ అయింది. కేటీఆర్ కు ధీటుగా సమాధానాలు ఇస్తోంది.

# ముందు నుయ్యి... వెనుక గోయ్యి

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 24:** తెలంగాణలో పొలిటికల్ హైటెన్షన్ పెరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి హైకోర్టు విధించిన గడువు సమీపిస్తోంది. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో స్పీకర్ నిర్ణయం తీసుకోక తప్పని పరిస్థితి నెలకొంది. మరోవైపు బీఆర్ఎస్‌కు దక్కాల్సిన పీఏసీ చైర్మన పదవి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కేటాయించింది. దీంతో బీఆర్ఎస్ రగిలిపోతోంది. మరోవైపు కోర్టు గడువు సమీపిస్తోంది. దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ నిర్ణయం ఏంటన్నది ఉత్కంఠ రేపుతోంది. పీఏసీ చైర్మన్ నియామకంపై ఇప్పటికే స్పీకర్ విమర్శలు ఎదుర్కొంటున్నారు. రాజ్యాంగ పదవిలో ఉండి



రూల్స్‌కు విరుద్ధంగా నిర్ణయం తీసుకోవడంపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. అయితే స్పీకర్ నిర్ణయం వెనుక పెద్ద వ్యూహమే ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇదిలా ఉంటే.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యే భవితవ్యంపైనా స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. అరికెపూడి గాంధీని బీఆర్ఎస్ సభ్యుడుగానే పరిగణిస్తూ.. తొమ్మిది మంది విషయంలో స్పీకర్ మరో కీలక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఉప ఎన్నికలు రాకుండా.. అనర్హత వేటు పడకుండా స్పీకర్ నిర్ణయం ఉంటుందని తెలుస్తోంది. ఎమ్మెల్యేలను అనర్హత నుంచి బయట పడేసేందుకు అధికార కాంగ్రెస్ వ్యూహాలు సిద్ధం చేస్తోందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా ఒకటే కారణం చెబుతున్నారు. తమ నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారామని అంటున్నారు. అధికార పార్టీలో ఉంటే నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని, తద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని చెబుతున్నారు. ఇది బీఆర్ఎస్‌ను ఇరుకున పెడుతోంది. గతంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఇదే విషయం చెప్పారు. ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారూ అదే చెబుతున్నారు. ఈ పరిస్థితిలో ఎమ్మెల్యేల భవితవ్యంపై ఉత్కంఠ పెరుగుతోంది.

# రైతులు రుణమాఫీ కోసం సెల్ఫీల నిరసన

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ మెదక్, సెప్టెంబర్ 24:** రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. సగం మంది రైతులకు కూడా కాంగ్రెస్ సర్కారు రుణమాఫీ చేయలేదంటూ రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే వైవిధ్యంగా పలుమార్లు ఆందోళనలు చేపట్టిన రైతులు తాజాగా 'సెల్ఫీ ఫర్ రుణమాఫీ' పేరుతో వినూత్న ఉద్యమం చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం సోషల్ మీడియా ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపేందుకు వీలుగా సెల్ఫీ వీడియోలు తీసుకుని పంపుతున్నారు. రైతులంతా ఒక్కచోట చేరి 'సెల్ఫీ ఫర్ రుణమాఫీ' వీడియోలు తీసి ట్విట్టర్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా సీఎంవోకు పంపే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.



**పొలంలో పాసుబుక్కులతో సెల్ఫీలు**

ఈ క్రమంలోనే ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోనీ ముఖరా (కే) గ్రామంలోనీ రుణమాఫీ కానీ రైతులు పంట పొలాల్లో వినూత్న నిరసన చేపట్టారు. రెండు లక్షలకు మించి బకాయిలు ఉన్న రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తు పంట పొలాల్లో పట్టా పాస్ పుస్తకాలతో సెల్ఫీలు దిగి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించారు. రెండు లక్షలకు పైగా ఉన్న రైతు రుణాలను వెంటనే మాఫీ చేయాలనీ, రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల అకౌంట్లలో జమ చేయాలనీ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని, రైతులకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులంతా కలిసి సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

**సిద్ధిపేటలో సేమ్ సీన్**

సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో కూడా రుణమాఫీ కానీ రైతులు.. "సెల్ఫీ ఫర్ రుణమాఫీ" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం ధర్మారం గ్రామంలోని రైతులు అందరూ కలిసి ఒకచోట చేరి "సెల్ఫీ ఫర్ రుణమాఫీ" వీడియోలు తీసి సీఎంవోకు చేరేలా ఫేస్ బుక్, ట్విట్టర్ తదితర సోషల్ మీడియా మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, నాయకులు మాట్లాడుతూ.. రుణ మాఫీ కానీ రైతులు ఎంత మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. వారి వేదనను కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిపేందుకే ఈ డిజిటల్ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. రుణ మాఫీ చేసిన అని జబ్బలు చరుచుకుంటున్న ముఖ్యమంత్రికి.. రైతులు గట్టి జవాబు చెబుతూ.. సెల్ఫీ వీడియోలు తీసి పంపారని తెలిపారు.

**ధర్మారంలోనే 300 రైతులు**

సిద్ధిపేట జిల్లాలోని ఒక్క ధర్మారం గ్రామంలోనే 300 మంది రైతులు సీఎం రేవంత్ రెడ్డికి సెల్ఫీ వీడియోలు తీసి పంపారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు.. రుణమాఫీ కానీ రైతుల సెల్ఫీ వీడియోలే గుణపాఠం చెబుతాయని నాయకులు హెచ్చరిస్తున్నారు.సీఎం, మంత్రులు వందశాతం రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్పితే.. సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదంటూ వారు ఆరోపించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఆలోచించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీఎం రేవంత్ ని రైతులు సెల్ఫీ వీడియోల ద్వారా డిజిటల్ ర్యాగింగ్ చేస్తారంటూ హెచ్చరించారు. రుణమాఫీ చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ సెల్ఫీ వీడియో ఉద్యమం లేపడం ఖాయం అన్నారు.

# లీకులతో వీక్స్....



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 24:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లో అధికారంలో ఉన్నా లేకపోయినా.. ఒకటే తీరు. ఆయన బయటకు రారు. జనంలో కలిసేందుకే గులాబీ దళపతి ఎక్కువగా ఇష్టపడరు. దానికి కారణాలు ఏవైనా ఆయన గత శాసనసభ, ఇటు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు దారుణమైన తీర్పు చెప్పినా ఇంకా మార్పు రాలేదు. ఎన్నికల సమయంలో వచ్చి నాలుగు డైలాగులు కొట్టి వెళ్లిపోతే ఓట్లు రాలతాయోమోనన్న ఇంకా పాతకాలం నాటి వ్యూహాలను కేసీఆర్ అనుసరిస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే దాదాపు రెండు నెలల నుంచి ఆయన పత్తా లేకుండా పోయారు. ఈ నెల వినాయక చవితి అంటే 11 తర్వాత జనంలోకి వస్తానని చెప్పిన కేసీఆర్ రాకుండా ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు రాష్ట్రంలో సమస్యలు లేవా? అంటే ఎందుకు లేవు. వరదలతో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు దెబ్బతిన్నాయి. వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. పంట నష్టంతో పాటు ఆస్తి నష్టం కూడా భారీ స్థాయిలోనే జరిగింది. ఏపీకి కేంద్ర బృందాలు వచ్చాయి. తెలంగాణకు మాత్రం ఇంకా రాలేదు. పరిహారం కోసం బాధితులు ఎదురు చూపులు చూస్తున్నారు. రాజకీయ విమర్శలు పక్కన పెట్టినా బాధితులను పరామర్శించాల్సిన బాధ్యత ఒక పార్టీ అధినేతగా కేసీఆర్ పై ఉంది. కానీ కేసీఆర్ మాత్రం బయటకు వచ్చేందుకే ఇష్టపడటం లేదు. మొన్నటి వరకూ కుమార్తె కవిత జైలులో ఉన్నారని బాధపడుతూ ఇంట్లో కూర్చున్నారనుకున్నా ఆమె కూడా బెయిల్ పై వచ్చారు. ఇప్పుడు కూడా కేసీఆర్ బయటకు రాకుండా ఎప్పుడో వచ్చి పర్యటనలు చేస్తామని లీకులు మీద లీకులు వదులుతున్నారు. అది ఫిక్సయిన డేట్స్ కాదు. కేవలం ప్రజల దృష్టి మరల్చడానికేనని అందరికీ తెలుసు. తనకు బదులు పార్టీ నేతలు హరీశ్ రావుతో పాటు మాజీ మంత్రులు తిరుగుతున్నప్పటికీ వారితో కేసీఆర్ ను ఒకగాటన కట్టి చూడలేరు. ప్రజలు కూడా కేసీఆర్ రావాలని కోరుకుంటారు. కేసీఆర్ వచ్చి బాధితుల పక్షాన పోరాటం చేస్తే కొంత వరకూ ప్రభుత్వంపై వత్తిడి పెరుగుతుందని ఆశిస్తారు. కానీ కేసీఆర్ బాధితుల గోడును కూడా పట్టించుకోకుండా ఫాం హౌస్ కే పరిమితమయ్యారంటే ఆయన పార్టీ బలోపేతం పట్ల ఎంతమాత్రం శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చు.ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఎలాగైనా నడిచింది. ప్రజలను కలిసినా, కలవకపోయినా రెండుసార్లు గెలిపించారు. తొమ్మిదేళ్లు ఇంటికే పరిమితం కావడం, సచివాలయానికి వచ్చే ఓపిక కూడా లేక ప్రగతి భవన్ లోనే తిష్ట వేసి కూర్చోవడంతో జనం చాచి కొట్టినట్లు తీర్పు చెప్పారు. ఉద్యమ పార్టీగా అవతరించిన బీఆర్ఎస్ కు ఇంతటి దుర్గతి పట్టడానికి ఆ పార్టీ నేతల కానేకాదు. కేవలం కేసీఆర్ వ్యవహారశైలి ప్రధాన కారణమని అందరికీ తెలుసు. ఎందరో నేతలు పార్టీని వదిలి వెళు తున్నారు. అయినా ఆయన తన తీరును మార్చుకోవడం లేదు. నేనింతే నన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఆయన మారరు. పార్టీ బలోపేతం కాదు.. ప్రజలు కూడా అంగీకరించరు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం?

**ఇద్దరు యువకులు మృతి. ఒకరికి గాయాలు**




**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ విశాఖపట్నం సెప్టెంబర్ 24:** మంగళవా రం ఉదయం 6.15 గంటలకు కంచరపాలెం ఇందిరా నగర్ ఎదురుగా జాతీయ రహ దారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా,ఒక యువకుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఊర్వశి జంక్షన్ వైపు నుండి తాటి చెట్ల పాలెం వైపు రేష్ బండిపై ముగ్గురు యువకులు అతివేగంతో వెళు ండగా ఈ ప్రమాదం జరిగినట్లు అనుకుంటున్నారు అయితే మృతి చెందిన యువకుల్లో ఒక యువకుడి గుండె భాగం బయటికి వచ్చేసింది మరో యువకుడు తలపగిలి మృతి చెందాడు. ఒకే బండి పై అతివేగంతో వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు ఒక యువకుడు తీవ్ర గాయాల పాలై రోడ్డుపై పడి ఉండడంతో వెంటనే స్థానికులు అంబులెన్స్ ఫోన్ చేయడంతో క్షణాల్లో అంబులెన్సర్ చేరుకుని ఆ యువకుడికి ప్రథమ చికిత్స చేపట్టింది ఇదిలా ఉండగా రేస్ బయట వస్తున్న యువకుల వాహనాన్ని ఏదైనా వాహనం ఢీ కొట్టిందా? లేదా యోగలే అతి వేగంతో వచ్చి డివైడర్ను ఢీకొంటున్నారా? అన్నది ప్రశ్న అర్థం గా మిగిలింది అంతేకాకుండా యువకులు మృతి చెంది ఉన్న స్థలానికి వీరు వాహనం దూరంలో డివైడర్ను ఢీకొని పడి ఉంది వాహనానికి ఎటువంటి ప్రమాదం జరగలేదు ఆ వాహనంపై వస్తున్న ఇద్దరు యువకులు చెందగా ఒక యువకుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు

## ధాన్యం రవాణా టెండర్లలో ఉద్రిక్తత



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ పెద్దపల్లి సెప్టెంబర్ 24:** పెద్దపల్లి కలెక్టరేట్ లో ధాన్యం రవాణా గోనే సంచుల రవాణా టెండర్ ప్రక్రియలో గందరగోళం నెలకొంది. లోకల్ నాన్ లోకల్ కాంట్రాక్టర్ల మధ్య తోపులాట జరగగా పోలీసులు వచ్చి ఇరువర్గాల వారిని సముదాయించారు... లోకల్ కాంట్రాక్టర్లకే ప్రాధాన్యమియాలని స్థానిక కాంట్రాక్టర్లు అంటున్నారు. ఓపెన్ టెండర్ కావడంతోనే టెండర్ వేయడానికి వచ్చామని కరీంనగర్ కు చెందిన లారీ కాంట్రాక్టర్లు అన్నారు.

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ రైస్ మిల్లులకు ధాన్యం రవాణా చేయడం, గన్నీ బ్యాగుల టెండర్ల కోసం జిల్లా సివిల్సప్లయ్ అధికారులు ఓపెన్ టెండర్ పిలిచారు. పెద్దపల్లి కలెక్టరేట్లోని సివిల్ సప్లయ్ ఆఫీసులో సోమవారం టెండర్లు వేయడానికి వచ్చిన కరీంనగర్ లారీ కాంట్రాక్టర్ పెద్దపల్లి,సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ సభ్యులు అడ్డుకున్నారు. రెండు అసోసియేషన్ సభ్యుల నడుమ తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో సుల్తానాబాద్ లారీ కాంట్రాక్టర్ కరీంనగర్ లారీ కాంట్రాక్టర్ యొక్క టెండర్ పత్రాలను గుంజుకొని పారిపోయారు. ఈ క్రమంలో ఆందోళన తీవ్రం కావడంతో పోలీసులు చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. అనంతరం కరీంనగర్ లారీ కాంట్రాక్టర్ మరో సెట్ టెండర్ పేపర్లను కలెక్టర్కు అందజేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లారీ కాంట్రాక్టర్ మాట్లాడుతూ టెండర్ల వెనుక బడా బాబులు ఉన్నారని, వాళ్లే నాన్ లోకల్ వాల్లతో టెండర్లు తక్కువకు వేయిస్తున్నారని ఆరోపించారు. నాన్ లోకల్ వాళ్లకు టెండర్లు దక్కేలా చేసి స్థానికంగా ఉన్న లారీ యజమానుల పొట్టలు కొట్టవద్దని అధికారులను వేడుకున్నారు.

# చివరి ప్రయత్నాల్లో ఆశవహులు

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ నల్గొండ, సెప్టెంబర్ 24:** ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. దసరా పండుగలోపే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశాలు ఉన్నాయన్న సమాచారంతో జిల్లా ఎమ్మెల్యేలు ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ లో ఇప్పటికే జిల్లా నుంచి సాగునీటి శాఖ మంత్రిగా ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి (హుజూర్ నగర్ ) , ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా కోమటిరెడ్డి (నల్గొండ) ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచీ మంత్రి వర్గంలో చోటుకోసం కాచుక్కూర్చున్న వారిలో ప్రథముడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తాజాగా మరికొందరి పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2023 జరిగిన ఎన్నికల్లో 11 చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారు. ఒక్క సూర్యాపేటలో మాత్రమే బీఆర్ఎస్ నెగ్గింది. కాగా, పదకొండు మంది ఎమ్మెల్యేలకు గాను ఇప్పటికే ఇద్దరు రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్నారు. అంటే ఇంకా ఏడుగురు ఎమ్మెల్యేలు మిగిలి ఉండగా, వీరిలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్ శాసనసభలో ప్రభుత్వ విప్ పదవిలో ఉన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి శాసన సభలో అంచనాల కమిటీ (ఎస్టిమేట్స్ కమిటీ)కి చైర్మన్ గా ఇటీవలే నియమితులయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు పొందిన వారు నలుగురు ఉన్నట్లు లెక్క. వీరు కాకుండా ఇంకా మందుల సామేలు (తుంగతుర్తి), వేముల వీరేశం (నకిరేకల్), బత్తుల లక్ష్మారెడ్డి (మిర్యాలగూడ), కుందూరు జైవీర్ రెడ్డి



(నాగార్జున సాగర్), బాలూ నాయక్ (దేవరకొండ), కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు), కుంభం అనిల్ కుమార్ రెడ్డి (భువనగిరి) ఉన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో సీఎం సహా 18 మందికి అవకాశం ఉండగా, మరో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది నెలలు గడిచిపోయాక ఆ ఆరు ఖాళీలను భర్తీ చేసేందుకు కసరత్తు జరుగుతోందని, దసరా లోగా మంత్రి వర్గ విస్తరణ ఉంటుందన్న సమాచారంతో జిల్లాలోని అయిదుగురు ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

### ఎవరి సమీకరణలు వారివి

మంత్రి వర్గంలో అవకాశం కోసం ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యేలకు ఎవరి లెక్కలు వారికి ఉన్నాయి. 2023 ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి వెనక్కి వచ్చి తిరిగి కాంగ్రెస్ లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవి ఇస్తామన్న హామీ మేరకే ఆయన కాంగ్రెస్ లో చేరారని ఆయన దగ్గరి అనుచర నాయకులు చెబుతున్నారు. కానీ, ఒకే కుటుంబం నుంచి ఇద్దరి మంత్రి పదవులు దక్కుతాయా అన్న ప్రశ్నలూ ఉన్నాయి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే మంత్రి వర్గంలో ఉన్నందున రాజగోపాల్ రెడ్డికి అవకాశం లభిస్తుందా లేదా అన్నది ప్రశ్నార్ధకంగానే కనిపిస్తున్నా, రాజగోపాల్ రెడ్డి తనకు ఢిల్లీలో ఏఐసీసీ స్థాయిలో ఉన్న పరిచయాలతో గట్టిగానే ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు.

### ఎస్సీ (మాదిగ) కోటాలో..

రాష్ట్ర మంత్రి వర్గంలో డిప్యూటీ సీఎంగా ఉన్న మల్లు భట్టు విక్రమార్క ఎస్సీ వర్గానికే చెందిన వారైనా ఆయన మాల కులానికి చెందిన వారు. అదే మాదిరిగా ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నదామోదరం రాజనర్సింహ ఎస్సీ వర్గానికే చెందిన ఆయన ఉప కులం వేరు. దీంతో ఎస్సీ మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోపాటు బీజేపీ నుంచే తిరిగి కాంగ్రెస్ గూటికి చేరిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామికి కూడా మంత్రి పదవి హామీ ఉన్నట్లు చెబుతున్నారు. కానీ, ఆయన కూడా ఎస్సీ మాల కులానికి చెందిన వారు కావడంతో మాదిగలకే అవకాశం ఎక్కువగా ఉంటుందున్న సమీకరణల నేపథ్యంలో వేముల వీరేశం, మందుల సామేలు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం


### బీసీ (యాదవ) కోటాలో..

తెలంగాణలో బీసీల్లో ప్రధానమైన కులాల్లో యాదవ ఒకటి. మంత్రి వర్గంలో బీసీ (గౌడ్) లనుంచి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నా.. మరో మేజర్ క్యాస్ట్ అయిన యాదవుల నుంచి ప్రాతినిధ్యం లేకపోవడంతో, ప్రభుత్వ విప్ గా ఉన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్ తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని అధిష్టానం వద్ద ప్రయత్నాలు మొదలు పెట్టారు.

### ఎస్టీ ( మైదాన ప్రాంత గిరిజనులు ) కోటాలో..

మంత్రి వర్గంలో ఎస్టీ కోటాలో ఇప్పటికే ములుగు ఎమ్మెల్యే ధనసని అనసూయ అలియాస్ సీతక్క మంత్రిగా ఉన్నారు. అయితే, ఆమె ఎస్టీ ఆదివాసీ కావడంతో ఎస్టీ లంబాడ (మైదాన ప్రాంత గిరిజనులు)లకు అవకాశం కల్పించాలన్న డిమాండ్ ఉంది. దీంతో కాంగ్రెస్ లో సీనియర్ గా ఉన్న(గతంలో ఒకసారి ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన ) దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్ మంత్రి పదవి ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి అయిదుగురు ఎమ్మెల్యేలు మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తుండడం ఆసక్తికరంగా మారింది. వీరిలో ఆలేరు, తుంగతుర్తి ఎమ్మెల్యేలు మొదటి సారి అసెంబ్లీకి ఎన్నికైన వారు కాగా, వీరేశం, బాలూనాయక్ రెండేసి సార్లు ఎమ్మెల్యేలుగా విజయాలు సాధించిన వారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు, ఆయన ఎంపీగా, ఎమ్మెల్సీగా కూడా పనిచేసిన అనుభవం ఉన్నవారు కావడం విశేషం.

# రోడెక్కిన విలీన గ్రామల ప్రజలు




**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ కరీంనగర్, సెప్టెంబర్ 24:** గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేసే ప్రతిపాదనను విరమించుకోవాలని, లేకుంటే కలెక్టరేట్ ను మంత్రి ఇంటిని ముట్టడిస్తామని గ్రామాల ప్రజలు హెచ్చరించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను గ్రేటర్ కరీంనగర్ గా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. కరీంనగర్ కు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు మరో ఆరు గ్రామ పంచాయితీలను కార్పొరేషన్ లో కలిపేందుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. అందుకు సంబంధించిన సిఫార్సు లేఖ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో కొత్తపల్లి మున్సిపాలిటీ తో పాటు బొమ్మకల్ దుర్శేడ్, గోపాల్ పూర్, చింతకుంట, మల్కాపూర్, లక్ష్మీపూర్ విలీన గ్రామాల ప్రజలు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. కార్పొరేషన్ లో విలీనం చేసే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ చింతకుంట, దుర్శేడ్, గోపాల్ పూర్ గ్రామస్థులు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి పోరుబాట పట్టారు. దుర్శేడ్ వద్ద రాజీవ్ రహదారిపై రెండు గ్రామాల ప్రజలు ధర్నా రాస్తారోకో దిగి మంత్రి పొన్నం ప్రభాకర్ తీరును నిరసించారు. కార్పొరేషన్ వద్దు.. గ్రామ పంచాయితీలే ముద్దు అంటూ ప్లకార్డ్స్ ప్రదర్శించారు. నగర సమీపంలోని గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేస్తే జాతీయ ఉపాధి హామీ కింద పొందే ఉపాధిని కోల్పోతామని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాల్లో ఉపాధి హామీ పథకం అమలు కావడం లేదని ఇదివరకు నగరంలో విలీనం చేసిన గ్రామాలు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని ఇలాంటి పరిస్థితుల్లో పచ్చని పంట పొలాలతో కళకళలాడే గ్రామాలను కార్పొరేషన్ లో కలుపొద్దని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ లో గ్రామాలను విలీనం చేస్తే కార్పొరేట్ కల్చర్ వచ్చి పచ్చని పంటపొలాలు రియల్ ఎస్టేట్ వెంచర్ గా మారి వ్యవసాయం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదివరకు కార్పొరేషన్ లో విలీనం చేసిన రాంపూర్, రాంనగర్, పద్మనగర్ ఇప్పటికి అబివృద్ధికి నోచుకోలేదన్నారు. పన్నులు పెరిగి సౌకర్యాలు కానరాక అభివృద్ధి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని అందుకే కార్పొరేషన్ లో కలుపొద్దని కోరుతున్నామని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి పోటీ చేసి పొన్నం ప్రభాకర్ ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత కరీంనగర్ ను వీడి హుస్నాబాద్ కు మకాం మార్చి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి నుంచి ఎమ్మెల్యే గా గెలిచి రాష్ట్ర మంత్రి అయ్యారుగతంలో కరీంనగర్ లో తన ఓటమికి కొత్తపల్లితో పాటు నగర సమీపంలోని గ్రామాలే కారణమనే కోపంతో మంత్రి పొన్నం ప్రభాకర్ కక్ష సాధింపులో భాగంగానే కొత్తపల్లి మునిసిపాలిటీ తో పాటు ఆరు గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో విలీనం చేసేందుకు యత్నిస్తున్నాడని రాజకీయ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. మంత్రి పొన్నం తన ఆలోచనను విరమించుకుని కార్పొరేషన్ లో గ్రామాలను విలీనం చేసే ప్రక్రియను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పోరేషన్ లో గ్రామాల విలీన ప్రక్రియను ఆపకుంటే మంత్రి పొన్నం ఇంటిని కలెక్టరేట్ ను ముట్టడిస్తామని దుర్శేడ్, గోపాల్ పూర్ గ్రామాల జేఏసీ ప్రతినిధులు హెచ్చరించారు. రెండు గ్రామాల ప్రజలు జేఏసీగా ఏర్పడి రోడ్డెక్కి ఆందోళన దిగి మంత్రికి అధికార యంత్రాంగానికి అల్టిమేటం ఇచ్చారు. గ్రామాల్లో ఉపాధిని, వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసే ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. విలీనం పై ప్రభుత్వం పునరాలోచన చేయకుంటే జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి కలెక్టరేట్ తోపాటు మంత్రి ఇంటిని ముట్టడిస్తామని జేఏసీ ప్రతినిధులు మంద రాయమల్లు, సంపత్ రావు, మల్లారెడ్డి, శ్రీనివాస్ హెచ్చరించారు.

# ఏది బఫర్ జోన్..? ఏదీ ఎఫ్‌టీఎల్..?

## హైడ్రా' బాధితుల ఉసురు ఎవరికి



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 24:** ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చేందుకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చింది. ఇప్పటివరకు పదుల సంఖ్యలో నిర్మాణాలను నేలమట్టం చేయగా.. వెయ్యి ఎకరాలకు పైగా భూమిని రికవరీ చేశారు. అయితే.. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలు విమర్శలకు దారితీస్తున్నాయి. ప్రజల నుంచి కూడా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా హైడ్రా సామాన్యుల బతుకులను బుగ్గి చేస్తోందనే అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి. ఉన్నోడికి, లేనోడికి ఒకే న్యాయం అని చెప్పినప్పటికీ.. పేదలు మాత్రం భారీ ఎత్తున నష్టపోతున్నారని సర్వత్రా అభిప్రాయం వ్యక్తం అవుతోంది. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలను కూల్చివేస్తున్నామని హైడ్రా కానీ, ప్రభుత్వం కానీ చెప్తోంది. అయితే.. ప్రజలకు మాత్రం ఏది బఫర్ జోన్, ఏది ఎఫ్‌టీఎల్ అనే అంశంపై క్లారిటీ లేకుండా పోయింది. ఎంతో కష్టపడి ఇల్లు కొనుగోలు చేస్తే ఇప్పుడు దానిని బఫర్ జోన్ అని, ఎఫ్‌టీఎల్ నిర్మాణం అంటూ చెబుతుండడంతో పేదప్రజలంతా ఆందోళనలో పడిపోతున్నారు. ప్రభుత్వం నుంచి కూడా ఇప్పటివరకు బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ నిర్మాణాలపై ఎలాంటి లిస్ట్ ఇవ్వలేదు. దాంతో ఎప్పుడు ఆ బిల్డింగ్ నేలమట్టం అవుతుందా అని ఎవరికి అర్థం కాని పరిస్థితి. ఒక పేదోడు ఇల్లు కొనుగోలు చేయాలన్నా.. ఇల్లు నిర్మించుకోవాలన్నా దశాబ్దాల కాలం సమయం పడుతుంది. ఎంతో ప్లానింగ్ ఉంటే కానీ ఒక ఇల్లును సంపాదించుకోలేం. నిద్రహారాలు మాని.. పగలు రాత్రిళ్లు కష్టపడి.. ఇంటి కలను నెరవేర్చుకునేందుకు కష్టపడుతుంటారు. అలా రూపాయి రూపాయి పోగేసి చాలా మంది ఇళ్లను కొనుగోలు చేశారు. అయితే.. తమ ఇళ్లు బఫర్ జోన్లు, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని వారికి కూడా తెలియదు. ముందుగా పర్మిషన్లు, పత్రాలను చూసే వారు ఆ మేరకు కొనుగోలు చేశారు. కోట్లకు కోట్లు పెట్టి కొనుగోలు చేసిన ఇళ్లు ఇప్పుడు నేలమట్టం అవుతున్నాయి. ఎవరైనా తెలిసి చేస్తే అది నేరం అవుతుంది.. తెలియక చేస్తే అది పొరపాటు అవుతుంది. అయితే.. ఇక్కడ జరిగింది పొరపాటే. మరి ఆ పొరపాటును సరిదిద్దే అవకాశం లేదా..? పొరపాటుకు కోట్ల రూపాయలు నష్టపోవాల్సిందే..? అనే అభిప్రాయం ఇప్పుడు సర్వత్రా వినిపిస్తోంది. నిన్న కూకట్‌పల్లి, అమీన్ పూర్ పరిధిలో హైడ్రా అక్రమ కట్టడాలను కూల్చేసింది. ఈ క్రమంలో బాధితుల నుంచి పెద్ద ఎత్తున రోదనలు వినిపించాయి. అధికారులు, పోలీసుల కాళ్లు వేళ్లా పడ్డారు. అయ్యా కాపాడండి అంటూ వేడుకున్నారు. కోట్లాది రూపాయల పెట్టుబడి పెట్టి ప్రజలు అక్కడ నివాసం ఉండిపోయారు. ఒక్కసారిగా హైడ్రా అధికారులు వచ్చి కూల్చివేతలు ప్రారంభించడంతో బాధితులంతా ఏం చేయాలో తెలీక బాధితులు ఏడ్చేశారు. కనీసం తమకు వారం రోజులైనా సమయం ఇవ్వాలంటూ కోరారు. కానీ.. అధికారులు తమకు ఉన్న నిబంధనల ప్రకారం వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రజలు అంతలా వేడుకున్నా హైడ్రా అధికారులు కనీసం కనికరించలేదు. తమ డ్యూటీని తాము చేసుకుంటూ వెళ్లారు. కనీసం వాటిల్లోని సామగ్రిని అయినా తీసుకొని వెళ్తామని, ఒక్క రోజు సమయం అయినా ఇవ్వాలని అన్నారు. అయినా అధికారులు మాత్రం ససేమిరా అన్నారు. దాంతో కోట్లాది రూపాయలు ఆస్తులు నేలమట్టం అయ్యాయి. మధ్య తరగతి కుటుంబాల జీవిత కాలం కష్టార్జితం కళ్లెదుటే కూలిపోతుంటే వారి ఆక్రోశం అంతాఇంతా కాదు. దేవుడా.. ఏంటి మాకు ఈ దుస్థితి అని వేడుకున్నారు. అయినా.. కనికరం లేని హైడ్రా కేవలం నిన్న ఒక్క రోజే హైడ్రా సుమారు 8 ఎకరాల స్థలాన్ని కైవసం చేసుకుంది. పేద, మధ్య తరగతి ప్రజలకు ఇల్లు కట్టుకోవాలనే కల ఉంటుంది. అయితే దానికి కొంత డబ్బు పోగేసి.. మరికొంత బ్యాంకు లోన్లు తీసుకొని కొనుగోలు చేస్తుంటారు. నిన్న హైడ్రా కూల్చివేతల్లో చాలా మంది బాధితులు ఇలానే కొనుగోలు చేశారు. కోటి రూపాయల్లో 20శాతం సొంతంగా పే చేసి.. మిగితా 80 శాతం వారు లోన్ల రూపకంగా తీసుకున్నారు. నిత్యం కష్టపడుతూ ఏదో ఒక రకంగా ఈఎంఐలు కడుతూ వస్తున్నారు. ఒక్కసారిగా హైడ్రా తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు బాధితుల ఈఎంఐల పరిస్థితి ఏంటనేది ప్రశ్నగా మిగిలిందిఅక్రమ కట్టడాలని హైడ్రా కూల్చివేస్తోంది. అయితే.. దీనికి బాధ్యులెవరు..? దీనికి బాధ్యత ఎవరిది..? కోట్లాది రూపాయల పేదల ఆస్తులకు రక్షణగా నిలిచేది ఎవరు..? ఇప్పుడు సర్వత్రా ఇవే ప్రశ్నలు వినిపిస్తునానయి. కోట్లాది రూపాయలతో కొన్న ఇళ్లకు ఆ సందర్భంలో అధికారులే అన్నిరకాల అనుమతులు ఇచ్చారు. బాధితులు సైతం ఆయా డాక్యుమెంట్లను చూసుకొని వాటిని కొనుగోలు చేశారు. ఆ సందర్భంలో బిల్డర్లు కానీ, రియల్ ఎస్టేట్ వ్యాపారులను నమ్మి ఆ రకంగా కొన్నారు. అయితే.. జీహెచ్ఎంసీ నుంచి, రెవెన్యూ పరంగా దాదాపు అనుమతులు వచ్చాయి. మరి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న వాటికి ఆ సందర్భంలో ఎలా అనుమతులు ఇచ్చారు అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఎవరో చేసిన తప్పిదాలకు ఇప్పుడు పేదలు నష్టపోవాల్సిందేనా..? ప్రభుత్వం వీరికి చెప్పే సమాధానం ఏంటి..? వీరికి భరోసా ఇచ్చే వారు ఎవరు..? చట్టం ప్రకారం పోతున్నామని హైడ్రా చెబుతున్నప్పటికీ ఆ చట్టం కొంత మందికే చుట్టంలా మారిందని ఇప్పుడు విమర్శలు వస్తున్నాయి. అనుమతులు ఇచ్చిన వారిని, అమ్మినవాడిని వదిలి కొన్న వారికి శిక్ష వేయడం ఏంటని వినిపిస్తున్న మాటలు. హైడ్రా పెద్దోళ్లను వదిలి పేదలను మాత్రమే టార్గెట్ చేస్తున్నదనే పేదలు ముక్తకంఠంతో వినిపిస్తున్నారు. దాంతో ఇప్పుడు ప్రజల నుంచి నిలదీతలు మొదలు కావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. చట్టరీత్యా నేరాలకు పాల్పడిన వారిని పేదలను శిక్షించడంపై ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైంది. అధికారంలో ఉన్న వారు బెదిరించడానికో.. బ్లాక్ మెయిల్ చేయడానికి వస్తే ప్రజల నుంచి నిలదీతలు రావాల్సిన అవసరం ఉందని సర్వత్రా వినిపిస్తోంది.

# కరీంనగర్ మ్యూజియంలో ఆదిమానవుల ఆయుధాలు

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ కరీంనగర్, సెప్టెంబర్ 24:** సామాన్యంగా పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు చరిత్ర కట్టడాలు దేశ కళా సంపద ఆదిమానవుల కాలంలో ఎలా ఉండేవారు, రాజుల కాలంలో ఇలాంటి నాణేలు ఉండేవి, బ్రిటిష్ కాలంలో ఎలాంటి నాణాలు ఉండేది, రాజులు యుద్ధ సమయంలో ఇలాంటి ఆయుధాలు వాడారు, ఆహార పదార్థాలు ఎలా ఉండేవి, భారతదేశ వివిధ ప్రాంతాల్లో ఉండే విలువైన కల సంపదలను అవగాహన కల్పించేందుకు విద్యార్థులను ఎక్స్కర్షన్ పేరుతో విహారయాత్రలకు తీసుకువెళ్లి వివిధ ప్రాంతాల్లో ఉండే మ్యూజియంలను సందర్శించి అవగాహన కల్పించేవారు. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికత పరిజ్ఞానం పెరిగే కొద్దీ నేటి యువత సోషల్ మీడియాకు బానిసలు అవుతూ ఈ కళా సంపద, ఒకప్పటి సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేని సమయంలోనే పురాతనమైన అద్భుత కట్టడాలు వాటి విలువలను తెలుసుకోవడం మానేశారు. మనదేశంలో కళాకారుల యొక్క కళ, దేశ సంపద, చరిత్రకారుల చరిత్ర, పురాతనమైన కట్టడాలు, ఆదిమానవులు ఆనాటి కాలంలో వాడిన ఆయుధాలు, చరిత్ర చెదిరిపోకుండా ఉండేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పురావస్తు శాఖ వారు



మ్యూజియం లు ఏర్పాటు చేశారు. నేటికీ ఎన్నో లక్షల సంవత్సరాల కాలం నాటి ఆదిమానవులు వాడినటువంటి ఆయుధాలు పురాతనమైన నానాలు, వేల ఏళ్ల చరిత్ర కలిగిన శిల్పకళ, రాజులు కాలం నాటి ఆయుధాలు పురవస్తు శాఖ వారు భద్రపరిచి వాటిని కాపాడుకుంటూ వస్తున్నారుఅయితే నేటికీ దేశంలో ఏదో ఒకచోట ఏదో ఒక రకమైన చరిత్ర కట్టడాలు పురాతనమైన నాణ్యాలు పురావస్తు శాఖ తవ్వకాల్లో బయటకు వస్తూనే ఉన్నాయి... కానీ... ఎంతో విలువైన ఈ సంపదలను వీక్షించేందుకు అయితే కొన్ని ప్రాంతాల్లో యువత ముందుకు రావడం లేదు. అలాంటి ప్రాంతంలో ఒకటి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మ్యూజియం అని చెప్పవచ్చు. కరీంనగర్ కేంద్రంలో పురవస్తు శాఖ వారు ఏర్పాటుచేసిన మ్యూజియం 1969లో స్థాపించారు. జాతిపిత మహాత్మా గాంధీ 100వ పుట్టినరోజు పురస్కరించుకొని గాంధీ సెంటినరీ మ్యూజియం పేరుతో మ్యూజియంను ఏర్పాటు చేసినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. కరీంనగర్ కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉండే ఈ మ్యూజియంలో ఆదిమానవుల కాలం నాటి సుమారు నాలుగు లక్షల సంవత్సరాల క్రితం ఆదిమానవులు వాడినటువంటి ఆయుధాలు ఈ మ్యూజియంలో ప్రదర్శించబడ్డాయి. రాజుల కాలంలో యుద్ధం సమయంలో వాడే ఆయుధాలు బ్రిటిష్ కాలంలాటి రాగి నాణాలు, గాజు నాణేలు ఇక్కడ భద్రపరిచారు. లక్ష సంవత్సరాల నాటి చాప అచ్చు, పూర్వకాలంలో వందల ఏళ్ల క్రితం నాటి రాతి శిల్పాలు ఇక్కడ నెలకొన్నాయి. రాజుల కాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు వారు ఆహారం తినేందుకు ఎంతో ఖరీదైన లోహంతో తయారు చేయించిన పాత్రలు నీరు తాగేందుకు పాత్రలు ఇతర దేశాల నుంచి తెప్పించినవి కూడా కరీంనగర్ మ్యూజియంలో భద్రపరిచి ప్రదర్శించి ఉన్నాయి. కానీ ఎన్ని విలువైన దేశ సంపద ను వీక్షించడానికి ఎవరు రాకపోవడం చాలా బాధాకరమైన విషయం. అయితే ఇప్పటికైనా మన దేశ కళా సంపద దేశ కళాకారుల యొక్క నైపుణ్యం పురాతన కట్టడాలు ఆదిమానవుల వాడినటువంటి ఆయుధాలు రాజులు బ్రిటిష్ పరిపాలనలో వాడిన యుద్ధ ఆయుధాలు వీక్షించడానికి నేటి యువత ఆసక్తి చూపుతారని మనము ఆశిద్దాం...

## మావోయిస్టు పోస్టర్ల కలకలం

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 24:** కుదునూరు ఆర్.కొత్తగూడెం ప్రధాన రహదారిపై భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్) పేరిట వాల్ పోస్టర్లు, కరపత్రాలు కలకలం రేపాయి. .ఈ పోస్టర్లలో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్) 20వ స్థాపన వార్షికోత్సవాన్ని 21 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 20 వరకు తెలంగాణ వ్యాప్తంగా సమరోత్సాహంతో జరుపుకోవాలని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో తలపెట్టిన అనాగరిక క్రూరమైన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా రాజకీయ, సైనిక పోరాటాలలో విరోచితంగా తలపడి వారిని ఓడించాలని, పార్టీని, విప్లవోద్యమాన్ని కాపాడుకోవాలంటూ మావోయిస్టులు పిలుపునిచ్చారు.

## తిరుపతి విమానంలో సాంకేతిక లోపం

**శంషాబాద్ కు తిరిగివచ్చిన ఎయిర్ ఇండియా విమానం**

**హైదరాబాద్ పెన్ పవర్:** శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తిరుపతి వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం లో టెక్నికల్ ప్రాబ్లం తో తిరిగి హైదరాబాద్ కు వచ్చింది. ఉదయం 6:30 కు హైదరాబాద్ నుంచి తిరుపతి విమానం బయలుదేరింది. తరువాత పైలట్ సాంకేతిక సమస్యను గుర్తించారు. దాంతో విమానాన్ని మార్గమధ్యలో తిరిగి శంషాబాద్ ఎయిర్పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ చేసారు. విమానంలో 60 మంది ప్రయాణికులు ఉన్నారు, వీరంతా సురక్షితం. దాదాపు రెండు గంటల నుండి తమను పట్టించుకున్న నాధుడు లేదు అంటూ ఎయిర్పోర్టులో ఆందోళనకు ప్రయాణికులు దిగారు. ఇందులో చిన్న పిల్లలతో సహా కొంతమంది ప్రయాణిస్తున్నారు, వీరికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు ఎప్పుడు పంపిస్తారంటూ విమాన సిబ్బందిని నిలదీస్తున్న పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## వృద్ధురాలిపై దాడి? బంగారం దోపిడి



**హైదరాబాద్ పెన్ పవర్:** శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ముదుచింతలపల్లి మండలం, జగ్గంగూడ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది .ఇంటి పక్కనే అద్దెకు ఉంటున్న భార్యభర్తలు బర్త్ డే పార్టీ అని ఇంటి యజమాని అయినా వృద్ధురాలు శివ్వ రాములమ్మ ను పిలిచి, కళ్ళు చేతులు కట్టేసి,నోట్లో గుడ్డలు కుక్కి ఆమె వంటి పై ఉన్న 10 తులాల బంగారం, 25 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు.కాసేపటికి వృద్ధురాలు నోట్లోని గుడ్డలు తీసుకొని కిటికీలోనుండి అరవడంతో చుట్టుపక్కల వారు ఆ వృద్ధురాలి ఇంటికి చేరుకొని చూడగా స్వల్ప గాయలు అయ్యాయి. స్థానికులు ఆమెను ములుగులోని ఆర్ వి ఎం హాస్పిటల్ కు తరలించారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దారియాప్తు చేస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆ దంపతులు వారం క్రితమే అద్దెకు దిగారని వారికీ ఇంట్లోకి సామాన్లు లేకపోతే వృద్ధురాలే ఇచ్చిందని తెలిపారు. దొంగతనానికి పాల్పడ్డ దుండగుల కోసం పోలీసులు సీసీ కెమెరాలను పర్యవేక్షిస్తున్నారు.

# కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకుహైకోర్టు నోటీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌కు రాజీనామా చేయకుండానే కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన దానం నాగేందర్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల్, కడియం శ్రీహరి ఘన్‌పూర్, తెల్లం వెంకట్‌రావు భద్రాద్రి కొత్తగూడెం, పోచారం శ్రీనివాస్‌రెడ్డి బాన్సువాడ, కాలె యాదయ్య చేవెళ్ల, టి ప్రకాష్ గౌడ్ రాజేంద్ర నగర్, ఎం సంజయ్ కుమార్ జగిత్యాల, గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరు, అరెకపూడి గాంధీ సెరిలింగంపల్లి.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ శ్రీనివాస్‌లతో కూడిన హైకోర్టు డివిజన్ బెంచ్ స్పీకర్, తెలంగాణ రాష్ట్ర శాసనసభ



కార్యదర్శి, భారత ఎన్నికల సంఘం కార్యదర్శి, న్యూఢిల్లీకి కూడా నోటీసులు జారీ చేస్తూ అక్టోబరు 4లోగా నోటీసులకు సమాధానమివ్వాలని ఆదేశించింది.

విచారణ సందర్భంగా. పిటిషనర్, ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కిలారి ఆనంద్ పాల్, మొత్తం 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తదుపరి అసెంబ్లీ కార్యక్రమాలలో పాల్గొనకూడదని పేర్కొన్నారు. వారి అధికారాన్ని ఉపయోగించకూడదని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోర్టును అభ్యర్థించారు. ఓటు హక్కు అటువంటి చర్య రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లో ప్రకటించబడిన నిబంధనలను ఉల్లంఘించినట్లు అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయా..? అనే విషయాన్ని పిటిషనర్ కోర్టుకు తెలియజేయలేనందున అటువంటి అభ్యర్థనను డివిజన్ బెంచ్ తిరస్కరించింది.ద

## జెసిబీల బ్యాటరీల చోరీ

**హైదరాబాద్ పెన్ పవర్:** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి మల్కారంలోని హెచ్‌ఎండీయే నర్సరీలో 22 వ తేదీ రాత్రి 12 గంటల సమయంలో రెండు జెసిబి లలోని బ్యాటరీలను దొంగిలించి, జెసిబిల అద్దాలను ధ్వంసం చేసి, జెసిబి లకు సంబంధించిన పరికరాలను దొంగిలించిన దుండగులు. దొంగిలించబడిన వాటి విలువ దాదాపుగా 50 వేల రూపాయల వరకు ఉంటుందని నర్సరీ నిర్వాహకులు వెల్లడించారు.

## టికెట్ లేని ప్రయాణికుల కోసం ప్రత్యేక డ్రైవ్

**హైదరాబాద్ పెన్ పవర్:** టికెట్ లేకుండా ప్రయాణం చేసే వారిని కట్టడి చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ముఖ్యంగా పండగల సీజన్ను దృష్టిలో ఉంచుకుని టికెట్ లేని ప్రయాణికులకు కట్టడి చేసేందుకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో అక్టోబరు 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, అక్టోబరు 25వతేదీ నుంచి నవంబరు 10వ తేదీ వరకు టికెట్ లేని, అనధికారిక ప్రయాణికులను కట్టడి చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించాలని 17 జోన్ల జనరల్ మేనేజర్లకు రైల్వేశాఖ లేఖ రాసింది.

## హైదరాబాద్ లో ఐటీ రైడ్స్

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో మరోసారి ఐటీ రైడ్స్ కలకలం రేపాయి. ఉదయం ఐదు గంటల నుంచి ఓ న్యూస్ ఛానల్ అధినేత ఇళ్లు, కార్యాలయాలపై తనిఖీలు చేస్తున్నారు అధికారులు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, బంజారాహిల్స్ చెక్‌పోస్టు, మాదాపూర్‌ని ఇళ్లు, ఆఫీసుల్లో సోదాలు చేస్తున్నారు. బొల్లా రామకృష్ణ న్యూస్ ఛానల్‌తోపాటు ఫైనాన్స్, హాస్పిటల్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. ఎందుకు తనిఖీలు చేస్తున్నారు. వచ్చిన ఆరోపణలు ఏంటని మాత్రం బయటకు రావడం లేదు. దాదాపు పది మంది అధికారుల బృందం ఉదయం ఐదు గంటల నుంచి ఆయన నివాసాలు, కార్యాలయాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ప్రస్తుతం బొల్లా రామకృష్ణ కూకట్‌పల్లిలోని రెయిన్‌బో విస్టాస్ ఐ బ్యాక్‌లో నివాసం ఉంటున్నారు. అక్కడ కూడా అధికారులు సోదాలు చేస్తున్నారు. ఎవర్నీ అటుగా వెళ్లనీయడం లేదు.

## పిగ్లీపూర్ లో ఇరు వర్గాల ఘర్షణ

**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పిగ్లీ పూర్ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. పిగ్లీపూర్ సర్వేనెంబర్ 17 లో సీలింగ్ లాండ్ లో వెంచర్ నిర్మాణం చేస్తుండగా రైతులు అడ్డుకున్నారు. రైతులు, పై వెంచర్ నిర్వాహకులు కర్రలు, రాళ్లతో దాడి జరిపారు. పలువురికి తీవ్ర గాయాలు అయ్యారు. వారిని హాస్పిటల్ కు తరలించారు. రైతులు గతంలో ఈ భూమి అమ్మినట్లు సమాచారం.. మరోసారి ఆ భూమి కావాలని కర్రలతో వెంచర్ కి వచ్చారని వెంచర్ యజమాని అన్నారు. పట్టాదారులు మరియు వెంచర్ యజమాని గోపాల్ యాదవ్ ఇరువర్గాల మధ్యన ఘర్షణ చెలరేగింది. ఫోర్జరీ డాక్యుమెంట్లను సృష్టించి అధికారులను తప్పు త్రోవ పట్టించాడని బాధితులు ఆరోపించారు. అధికారుల చుట్టూ గత 6 నెలల నుండి తిరిగిన తమకి న్యాయం జరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. వెంచర్ యజమాని గోపాల్ యాదవ్ మాట్లాడుతూ హెచ్‌ఎండిఏ పర్మిషన్ తీసుకుని లేఅవుట్ చేశాను ఇప్పుడు ఈ రైతులు కర్రలతో లోపలికి వచ్చి మా మనుషుల్ని కొట్టారు. ఇరువర్గాల మధ్య దాడి జరగడంతో పలువురికి గాయాలయ్యాయి. అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ కి గతంలో కూడా మేము ఫిర్యాదు చేసాము. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు.

## 8మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం,గుర్తు తెలియని వ్యక్తి మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** మియాపూర్ నుండి కూకట్పల్లి కి వెళ్ళే ప్రధాన రహదారి పిల్లర్ నంబర్ 622 వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లడంతో వ్యక్తి తీవ్ర రక్తస్రావం తో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతి చెందిన వ్యక్తి వివరాలు సేకరిస్తున్నారు. సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. హిట్ అండ్ రాన్ గా కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ నేత విహెచ్ దీక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు మంగళవారం హిమాయత్ నగర్ లోని టీటీడీ ఆలయంలో పూజలు జరిపారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని దీక్షకు కూర్చున్నారు. విహెచ్ మాట్లాడుతూ తిరుమల లో జరుగుతున్న ఘటన తీవ్రంగా కలిచివేసింది. ప్రపంచంలోనే వెంకన్న లడ్డుకు పవిత్రత ఉంటుంది. అలాంటి పవిత్రమైన లడ్డులో జంతువుల క్రొవ్వు కలపడం దారుణం. ప్రపంచ దేశాలలో వెంకన్న భక్తులు ఉన్నారు. గతంలో వైసిపి , ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉంది. తిరుమల లో దేవుడిపై ఒట్టు వేస్తూ రాజకీయం చేస్తున్నారు. సిబిఐ విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయి. తాను చేస్తున్న దీక్ష తో అయిన కేంద్ర ప్రభుత్వంలో చలనం రావాలని అన్నారు.

## సాగర్ ఎడమ కాలువ గండిని పరిశీలించిన మంత్రి ఉత్తమ్




**హైదరాబాద్ పెన్ పవర్:**నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద నాగార్జున సాగర్ ఎడమ కాలువ తెగిపోయిన గండిని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంగళవారం పరిశీలించారు. పనులలో అలసత్వం వహించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. నిర్మాణ పనులు ఎందుకు ఆలస్యం జరిగిందని ప్రశ్నించారు. రైతులుకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారను. పంటలు ఎండిపోతున్నాయని రైతులు తెలపడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు.

### బంగాళాఖాతంలో అల్పపీడనం
### తెలంగాణలోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**పశ్చిమ మధ్య బంగాళాఖాత ప్రాంతంలోని ఉపరితల ఆవర్తనం, దక్షిణ కోస్తా, మయన్మార్ ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం తూర్పు–పశ్చిమ ద్రోణితో కలిసి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంటుందని వాతావరణ కేంద్ర తెలిపింది. ఎత్తుకు వెళ్ళేకొలది నైరుతి దిశగా వంగి ఉంటుందని, దీని ప్రభావంతో నేటి నుంచి మరో మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. నిర్మల్, నిజామాబాద్, సూర్యాపేట, నల్గొండ, మహబూబాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 30–40 కి.మీ వేగంతో ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు వీచనున్నాయి. ఉమ్మడి నిజామాబాద్, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, వరంగల్, హనుమకొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచనున్నాయి. బుధవారం నాడు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

# బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన పేదవాళ్ళ మీద పగబట్టి రేవంత్ రెడ్డి

## నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన పేదవాళ్ళ మీద పగబట్టి ఇవాళ రేవంత్ రెడ్డి వాళ్ళ వెంట పడుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం సోదరుడు తిరుపతి రెడ్డికి ఒక న్యాయం.. గరీబోళ్లకు ఒక న్యాయమా..? అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాకుండా క్లీన్ స్వీప్ చేశాం. ఏకపక్షంగా ఓటేసి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను గెలిపించారు. అందుకే హైదరాబాద్‌లో ఉంటున్న పేద ప్రజలపై సీఎం పగబట్టిండు. హైదరాబాద్‌లో ఉండే గరీబోళ్లు.. ఆటో డ్రైవర్లు, బస్తీల్లో ఉండే పేదోళ్ల వెంట పడ్డాడు. సీఎంకు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే



తన అన్నతో పాటు పేదోళ్లను కూడా సమానంగా చూడాలి. వాళ్ల అన్నకు ఒక న్యాయం ఉంటది.. గల్లీల ఉండే గరీబోళ్లకు ఒక న్యాయం ఉంటదా..? దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో తిరుపతి రెడ్డి ఇల్లు ఉంటది. తిరుపతి రెడ్డికి నోటీసులు ఇచ్చి.. కోర్టుకు పోయి కాగితం తెచ్చుకో నిన్ను ముట్ట అని చెప్తాడు. అదే గరీబోడి ఇంటికి తెల్లవారుజామున 3 గంటలకు బుల్డోజర్లు వస్తాయి. పుస్తకాలు తీసుకుంటాం అంటే దయ ఉండదు. బియ్యం తీసుకుంటాం అంటే దయ ఉండదు. చెప్పుల దుకాణంతో బతికేవారిని రోడ్డున పడేస్తారు. బిల్డింగ్‌లు నిర్దాక్షిణ్యంగా కూలగొడుతారు. తిరుపతి రెడ్డికి ఒక న్యాయం.. పేదోళ్లకు ఒక న్యాయమా..? కోర్టులు పని చేయని శని, ఆదివారాల్లో వచ్చి కూలగొడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.మనం పదేండ్లలో కన్‌స్ట్రక్షన్ చేస్తే.. రేవంత్ రెడ్డి డిస్ట్రక్షన్ చేస్తుండు. ఒక్క శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 12 వేల కోట్ల రూపాయాలు పెట్టి ఫ్లై ఓవర్లు, లింక్ రోడ్లు, అండర్ పాస్‌లతో పాటు ఎస్టీపీలు కట్టాం. మనం మంచి పనులు చేసుకుంటూ పోయాం. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 9 నెలల కాలంలో ఒక్క మంచి పని చేయలేదు. రియల్ ఎస్టేట్ దందా తప్ప ఒక్కటి మంచి పని చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# పదవుల కోసం రేవంత్ రెడ్డి నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారు

> హైకోర్టు తీర్పుతో సీఎం రేవంత్ రెడ్డి గుండెల్లో మొదలైన దడ
>
> పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్
>
> బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:** పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు తీర్పుతో సీఎం రేవంత్ రెడ్డి గుండెల్లో దడ మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆ అక్కలను నమ్ముకుంటే బతుకు జూబ్లీ బస్టాండ్ అయితదని సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని అవమానించిండు. ఇంటింటికి తిరిగి 10 మంది ఎమ్మెల్యేలను చేర్చుకున్నావ్ కదా.. వారి బతుకు జూబ్లీ బస్టాండ్ అయింది. వారిని నువ్వు కాదన్నవడితివి.. మేం కాదన్నవడితిమి. రేపు ప్రజలు కూడా ఛీకొడుతారు. బుద్ధి చెప్తారు. ఇంటింటికి తిరిగి చేర్చుకుని ఇప్పుడు కాదన్నవడితివి.. ఎందుకు భయమేస్తుంది రేవంత్ రెడ్డి. ఎందుకంటే.. మొన్న హైకోర్టు తీర్పుతో రేవంత్ గుండెల్లో దడ మొదలైంది. ఉప ఎన్నికలు వస్తాయి.. ప్రజలు బుద్ధి చెప్తారని రేవంత్ భయపడుతున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు.పదవుల కోసం రేవంత్ రెడ్డి నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారు. దమ్ముంటే ఈయనను పార్టీలో చేర్చుకున్నామని చెప్పు.. కచ్చితంగా అనర్హత వేటు వేస్తామని చెప్పు. ఎన్నికల్లో కొట్లాడుతాం.. మంచి పనులు చేస్తున్నామని చెప్పి ప్రజల్లోకి రా. అలా రా ధైర్యంగా ప్రజలలోకి. హైదరాబాద్‌లో చేసిందేమీ లేదు.. గబ్బు రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నారు. ఏదో ఒకటి చేసి ఎన్నికలు రాకుండా దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నారు. దీన్ని గల్లీలో స్థానిక నేతలు.. ఢిల్లీలో నీ పార్టీ గమనిస్తుంది. ఎక్కువ కాలం డ్రామాలతో అటెన్షన్ డైవర్షన్ గేమ్‌లతో రాజకీయం నడవదు. ఎక్కువ కాలం ఈ దిక్కుమాలిన కార్యక్రమాలు నడవవు అని కేటీఆర్ పేర్కొన్నారు.

# 24గంటల్లో 41కాన్పులు చేసి పాలమూరు ప్రభుత్వ వైద్యుల రికార్డు

**హైదరాబాద్ పెన్ పవర్:**
ప్రభుత్వ ఆసుప్రతిలో ప్రసవాల సంఖ్య సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. 24గంటల్లో 41కాన్పులు చేసి పాలమూరు ప్రభుత్వ వైద్యులు రికార్డు సృష్టించారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ అస్పత్రిలో ఒక్కరోజులో పెద్ద మొత్తంలో డెలివరీలు నిర్వహించారు వైద్యులు. సెప్టెంబర్ 19వ తేదీన ఒక్కరోజే 41 కాన్పులు చేసి మతాశిశు విభాగ వైద్యులు రికార్డు సృష్టించారు. ఈ కాన్పుల్లో 42మంది శిశువులు జిల్లా అస్పత్రిలో ఒక్కరోజే జన్మించారు. ఒక మహిళ కవలలకు జన్మనివ్వడం విశేషం. మొత్తం కాన్పుల్లో 16మంది మగ, 26మంది ఆడ శిశువులు ఉన్నారు. మొత్తం 10మంది వైద్యులు నిర్వహించిన 41 కాన్పుల్లో 10 నార్మల్ కాగా, 31 సీజేరియన్ డెలివరీలు అయ్యాయి. గతంలో ఇదే ఆసుపత్రిలో ఒకే రోజు 43 కాన్పులు చేసి ఔరా అనిపించారు.సాధారణంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అస్పత్రిలో మతాశిశు విభాగానికి



మహిళలు పెద్ద ఎత్తున ప్రసవానికి వస్తున్నారు. ప్రతిరోజు సుమారు 600 నుంచి 800మంది వరకు గర్భిణిలు ఓపీ కోసం వస్తుంటారు. ప్రైవేటు అస్పత్రులకు ధీటుగా ఈ విభాగం ప్రతిరోజూ కిటకిటలాడుతోంది. అలాగే ప్రతిరోజూ దాదాపు 30నుంచి 35 వరకు కాన్పులు నిర్వహిస్తున్నారు. ఇక రానున్న రోజుల్లో ఈ డెలివరీల సంఖ్యను పెంచే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఎలాంటి పరిస్థితుల్లో వచ్చినా ఎంత మంది వచ్చినా చికిత్స విషయంలో రాజీ ఉండదంటున్నాయి జిల్లా ఆస్పత్రి వర్గాలు.ఇక, పెద్ద ఎత్తున డెలివరీలు నిర్వహించిన మతాశిశు విభాగాన్ని సూపరింటెండెంట్ సంపత్ కుమార్ సింగ్ అభినందించారు. డెలివరీలు అన్నీ కూడా హైరిస్క్ కేసులేనని, వైద్యులు ఎంతో జాగ్రత్తగా కాన్పులు చేశారని ఆయన చెప్పారు. ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో శ్రమిస్తున్న వైద్యుల సేవలు అభినందనీయమని చెప్పారు. ఇక రికార్డు స్థాయిలో కాన్పులు నిర్వహించడంతో అటు పేషంట్లు, వారి బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.